గంజాయి విక్రేతల అరెస్ట్

జైపూర్, నవంబర్ 14: జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నర్వ గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న నలుగురిని గురువారం జైపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను జైపూర్ ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ వెంకటేశ్వర్ వెల్లడించారు. నెన్నెల మండలం ఘన్‌పూర్‌కు చెందిన పోతురాజుల ఆకాశ్, జైపూర్ మండలం నర్వ గ్రామానికి చెందిన దూట రాజ్‌కుమార్, జైపూర్‌కు చెందిన షేక్ అఫ్రిది, పెగడపల్లికి చెందిన తోట ప్రశాంత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీలేరు గ్రామం నుంచి గంజాయి ఈ ప్రాంతానికి తీసుకువచ్చి అమ్ముతున్నారన్న సమాచారం అందింది. వారిపై నిఘా పెట్టి పట్టుకున్నట్లు ఏసీపీ తెలిపారు. వారి వద్ద నాలుగు మొబైల్ ఫోన్లతో పాటు 1.38 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై 230 సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితులను పట్టుకున్న హెడ్‌కానిస్టేబుల్ మల్లయ్య, చిప్ప సదానందంను ఏసీపీ అభినందించి రివార్డు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై కేసు

కాసిపేట, నవంబర్ 14 : కాసిపేట మండలంలోని దేవాపూర్ పాత అంగడి బజార్‌కు చెందిన ఓ మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించిన షేక్ గౌస్, షేక్ షబ్బీర్‌పై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ పున్నం చంద్ తెలిపారు. బాధిత మహిళ అన్న, మేన మామ మధ్య జరిగిన గొడవ విషయంలో బాధితురాలికి వరుసకు మామయ్య షేక్ గౌస్ ఫోన్ చేసి మాట్లాడాలని పీరీల బంగ్లా దగ్గరికి రావాలని చెప్పగా అక్కడికి వెళ్లింది. షేక్ గౌస్‌తో పాటు అతనికి వరుసకు తమ్ముడు షేక్ షబ్బీర్ అసభ్యకరంగా ప్రవర్తించారని బాధితురాలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

వేతనాలు చెల్లించాలి

నెన్నెల, నవంబర్ 42 : ఐదు నెలలుగా తమకు వేతనాలను చెల్లించడం లేదని పేర్కొంటూ నెన్నెల మండల గ్రామ పంచాయతీ కార్మికులు మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. సమస్య పరిష్కరించేందుకు కృషిచేస్తానని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆయన కలెక్టర్ వెంట ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్ తదితరులున్నారు.

నాణమైన బొగ్గుతోనే సింగరేణికి మనుగడ

ప్రతిజ్ఞ చేపిస్తున్న బెల్లంపల్లి జీఎం శ్రీనివాస్

రెబ్బెన, నవంబర్ 14: సింగరేణి సంస్థ మనుగడ సాధించాలంటే బొగ్గు నాణ్యత అత్యంత ప్రధానం అని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ అన్నారు. బెల్లంపల్లి ఏరియాలో గురువారం ప్రపంచ నాణ్యత దినోత్సవం పురస్కరించుకొని గోలేటి జీఎం కార్యాలయం, గోలేటి సీహెచ్‌పీ, ఖైరిగూడ ఓసీపీ ల వద్ద కార్యక్రమాలు నిర్వహించగా గోలేటి జీఎం కార్యాలయం వద్ద ఏరియా జీఎం జెండా ఆవిష్కరించి, నాణ్యతపై ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. నాణ్యత లేని బొగ్గు ను వినియోగదారునికి అందించటం వలన సంస్థకు నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, క్వాలిటీ ఇంచార్జి గుమాస రవి, సీనీయర్ పీవో శ్రీనివాస్ లతో పాటు పలువురు ఉన్నారు.

శ్రీరాంపూర్‌లో..

శ్రీరాంపూర్, నవంబర్ 14:

శ్రీరాంపూర్ ఏరియాలో బొగ్గు నాణ్యతా వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి శ్రీరాంపూర్ ఓసీపిపై గురువారం బొగ్గు నాణ్యతా వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఓసీపీపై మేనేజర్ బ్రహ్మాజీరావు బొగ్గు నాణ్యతా వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్మికులకు బొగ్గు నాణ్యతపై క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఇన్‌చార్జి సేఫ్టీ ఆఫీసర్ సంపత్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, ఇంచార్జి ఫిట్ కార్యదర్శి నల్లపు సత్తయ్య, క్వాలిటీ ఇన్‌చార్జి కుమ్రుద్దీన్, ఈఈ శ్యాంసుందర్, సీనియర్ పీవో శంకర్ పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి, నవంబర్ 14: మందమర్రి జీఎం కార్యాలయ ఆవరణలో పతాకాన్ని ఇన్‌చార్జి జీఎం విజయ్ ప్రసాద్ ఆవిష్కరించి బొగ్గు నాణ్యతా వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం అధికారులు, కార్యాలయ సిబ్బందితో బొగ్గు నాణ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, క్వాలిటీ ఇన్‌చార్జి ఆఫీసర్ వెంకటరెడ్డి, ఏఐటీయూసీ జీఎం కార్యాలయ ఫిట్ కార్యదర్శి సాంబశివ రెడ్డి, డీపీఓ ఎండీ ఆసీఫ్, అన్ని డిపార్ట్‌మెంట్ల హెచ్‌వోడీలు, సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

లక్షెట్టిపేట, నవంబర్ 14 : గురుకులం విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సూచించారు. లక్షెట్టిపేటలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న కాళేశ్వరం జోన్ 10వ స్టోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి అరుణకుమారి, ప్రిన్సిపాల్ రమాకళ్యాణి, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వర్‌రావు, తహసీల్దార్ దిలీప్‌కుమార్‌తో పాటు పీడీలు, పీఈటీలు, పేరెంట్ కమిటీ సభ్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

లక్షెట్టిపేట, నవంబర్ 14: లక్షెట్టిపేటలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను మండల ప్రత్యేక అధికారి సంజీవరెడ్డి తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించి, వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, పరిశుభ్రత పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మండలంలోని వెంకట్రావుపేటలో సర్వేను పరిశీలించి పంచాయతీ కార్యదర్శి హరికృష్ణకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో సరోజ, ఏఎస్‌వో అరుణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దీపావాహినితో పాటు ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఉన్నారు.

కాలం చెల్లిన మందులు వాడొద్దు

తాండూర్, నవంబర్ 14 : కాలం చెల్లిన మందులను ఒక నెల ముందస్తుగానే గుర్తించి వాటిని వాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి కే అంజయ్య వైద్య సిబ్బందికి, ప్రిన్సిపాళ్లకు సూచించారు. మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే, కస్తుర్బా పాఠశాల, ఎస్సీ బాలుర వసతి గృహాలను సందర్శించి పాఠశాల విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు భోజనం, వైద్య సదుపాయంపై ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీవో అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ కవిత, వినోద్ కుమార్, సూపర్‌వైజర్ నంద కుమార్, పంచాయతీ కార్యదర్శులు డీ దివాకర్, ఎం ఉదయ్‌రామ్‌ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తాండూరు మండల వ్యవసాయాధికారిగా సుష్మ

తాండూర్, నవంబర్ 14 : తాండూర్ మండల వ్యవసాయాధికారిగా కే సుష్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి ఏవో గా విధులు నిర్వర్తిస్తున్న ప్రేమ్‌కుమార్ ఆమెకు బాధ్యతలు అప్పజెప్పారు. నూతన ఏవోకు కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి

చెన్నూర్, నవంబర్ 14: వాహనదారులు తప్పని సరిగా వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని ఎంవీఐ రంజిత్‌కుమార్ అన్నారు. చెన్నూర్‌లో రవాణాశాఖ ఆధ్వర్యంలో గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఆటో డ్రైవర్లకు ఆయన అవగాహన కల్పించారు. వాహన పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ నిబంధనలపై పలు సూచనలు చేశారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

మందమర్రి రూరల్, నవంబర్ 14: పీఏసీఎస్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని సారంగపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం చైర్మన్ ఎస్.ప్రభాకర్ రావు తో కలిసి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, ఎంపీడీవో రాజేశ్వర్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, మండల విస్తీర్ణ అధికారి ముత్యం తిరుపతి, కనకరాజు, కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి మదన పోచమ్మ జాతర

కోటపల్లి, నవంబర్ 14 : కోటపల్లి మండలంలో శుక్రవారం నుంచి మదనపోచమ్మ జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం పారుపల్లి వద్ద గోదావరిలో అమ్మవార్లకు అభిషేకం, శనివారం అమ్మవార్ల రథోత్సవం, ఆదివారం బోనాలు ఉంటాయని తెలిపారు.

కలెక్టర్‌పై దాడి చేసినందుకు నిరసన

తాండూర్/మందమర్రి రూరల్/హాజీపూర్/ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్14: వికారాబాద్ కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ తాండూర్, మందమర్రి తహసీల్ కార్యాలయం ఎదుట రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నాయకులు, ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆసిఫాబాద్‌లో కలెక్టరేట్ ఎదుట అధికారులు, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

నకిలీ విత్తనాలపై రైతుల ఫిర్యాదు

జన్నారం, నవంబర్ 14 : నకిలీ వరి విత్తనాలు సరఫరా చేయడంతో తీవ్రంగా నష్టపోయామని, ఆ కంపెనీపై చర్యలు తీసుకోవాలని మండలంలో కవ్వాల్ హాస్టల్ తండా, కొత్తపేట గ్రామాలకు చెందిన 30 మంది రైతులు మండల వ్యవసాయ శాఖ అధికారి కస్తూరి సంగీతకు గురువారం ఫిర్యాదు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో మండల కేంద్రంలోని వివిధ ఫర్టిలైజర్ షాపుల్లో నూజీవీడు కంపెనీకి చెందిన అన్నపూర్ణ వరి విత్తనాలు వేశామని ప్రస్తుతం ఎకరాకు 20 క్వింటాళ్ల వడ్లు రావాల్సి ఉండగా 6 క్వింటాళ్లు మాత్రమే దిగిబడి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. డీలర్లు, కంపెనీపై చర్యలు తీసుకుని నష్టపరిహారం ఇప్పించాలని పేర్కొన్నారు.

క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

దండేపల్లి, నవంబర్11: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్)కన్వీనర్ ఘణిరాజా అన్నారు. దండేపల్లి మండలంలోని రెబ్బెన్‌పెల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్)ఆధ్వర్యంలో అండర్-14 జోనల్ స్థాయి వాలీబాల్ పోటీలు(బాలికల) గురువారం నిర్వహించారు. మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్ జట్ల నుంచి 50 మంది క్రీడాకారులు ఇందులో పాల్గొన్నారు. మంచిర్యాల జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, ఆదిలాబాద్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఉమ్మడి ఆదిలాబాద్ జట్టును ఎంపిక చేశారు. సిద్దిపేట జిల్లా చేగుంటలో జరగనున్న చాంపియన్‌షిప్‌లో వీరు జిల్లా తరపున తరుపున ప్రాతినిధ్యం వహించనున్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కన్వీనర్ హెచ్ఎం మంత్రి రాజు, పీడీలు రామ్మోహన్‌రావు, రోజి వరకు మారి, గోపాల్, యాకూబ్, సత్యనారాయణ, సాంబమూర్తి, వహీదాబేగం, కార్తిక్ ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉపాధ్యాయుల కృషితోనే ఉజ్వల భవిష్యత్

జన్నారం, నవంబర్ 14 : ఉపాధ్యాయుల కృషితోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని డీఈవో యాదయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలో కలమడుగు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల లతో సమావేశం నిర్వహించారు. పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కట్ట రాజమౌళి, ఎంఈవో నడిమెట్ల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

మంచిర్యాలటౌన్, నవంబర్ 14: ఈ నెల 15న ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంచిర్యాల డిపో మేనేజర్ ఎస్ జనార్దన్ తెలిపారు. సెల్ నం. 9959226004 నంబర్‌కు ఫోన్‌చేసి సమస్యలుతెలుపవచ్చని పేర్కొన్నారు.

వలసకూలీలపై కుక్కల దాడి

నెన్నెల, నవంబర్ 14 : నెన్నెల మండలంలో పిచ్చి కుక్కల దాడిలో పలువురు వలస కూలీలకు గాయాలయ్యాయి. నెన్నెల, నందులపల్లి, ఘన్‌పూర్‌కు మహారాష్ట్ర నుంచి పత్తి తీయడానికి వచ్చిన కూలీలపై పిచ్చి కుక్కలు దాడి చేయడంతో 8 మంది గాయలయ్యాయి. గురువారం ఉదయం కొందరిని, సాయంత్రం నలుగురి గాయపరిచాయి. వీరంతా నెన్నెల ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నారు.

కన్నెపల్లి : అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవంలో చిన్నారులు

మంచిర్యాలలో వివిధ వేషధారణలో చిన్నారులు

శ్రీరాంపూర్‌లో..

మందమర్రిరూరల్ : మోడల్ స్కూల్ లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఉత్సాహంగా బాలల దినోత్సవం

కాసిపేట : ధర్మారావుపేటలో ఫుడ్‌ఫెస్టివల్

దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజును పురస్కరించుకొని గురువారం మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని అన్ని పాఠశాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

-నమస్తే నెట్‌వర్క్, నవంబర్ 14

ఆసిఫాబాద్‌లో ఉపాధ్యాయుల వేషధారణలో వాసవీ విద్యార్థులు

కాగజ్‌నగర్ : నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న విద్యార్థులు

వసతి గృహం పనులను త్వరగా పూర్తి చేయాలి

• కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 14 : జిల్లాలోని నర్సింగ్ కళాశాల విద్యార్థినుల కోసం వసతి కల్పించేందుకు చేపట్టిన వసతి గృహం పనులు త్వరగా పూర్తి చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో పాత కలెక్టరేట్ వైటీసీ భవనంలో నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు వసతి గృహం ఏర్పాటు కోసం చేపట్టిన పనులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

పాఠశాలకు ప్రహరీ నిర్మించాలి

పాఠశాల విద్యార్థుల భద్రత దృష్ట్యా ప్రహరీ నిర్మించాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం మోతుగూడ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావుతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల జాతీయ రహదారికి సమీపంలో ఉన్నందున విద్యార్థుల భద్రత దృష్ట్యా ప్రహరీ నిర్మించాలని, విద్యా శాఖ, ఇంజినీర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపి, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.

బ్యాంకర్లు వార్షిక రుణ లక్ష్యాలను సాధించాలి

2024-25 ఆర్థిక సంవత్సరం వార్షిక లక్ష్యాలను సాధించే దిశగా బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ సమన్వయకర్త సుర్జిత్ కార్తికేయన్, ఎస్.ఎల్ బీసీ కన్వీనర్ శ్రీహరితో కలిసి ద్వితీయ త్రైమాసిక సమావేశానికి హాజరై బ్యాంకు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజీలు 100 శాతం పూర్తి చేసే విధంగా బ్యాంకర్లు, సెర్ప్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి స్వనిధి, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన, ముద్ర, స్టార్టప్ ఇండియా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి కల్పించే విధంగా రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కార్పొరేషన్, గిరిజన సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా మంజూరైన రుణాలలో రాయితీ నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. పంట రుణాల లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. నాబార్డు కింద రైతులకు డెయిరీ ఫామ్, చేపల పెంపకానికి రుణాలివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజియన్ అధికారులు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, బ్యాంకు మేనేజర్లు, సెర్ప్, మెప్మా అధికారులు, డీడీ ఎలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలి

జిల్లాలో కేటాయించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. గురువారం ఆసిఫాబాద్ మండలం అప్పపెల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావుతో కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట డీఆర్డీవో దత్తారాం, అడిషనల్ డీఆర్డీవో రామకృష్ణ, మార్కెటింగ్ అధికారులు తదితరులున్నారు.

'గ్రూప్ 3'ని పకడ్బందీగా నిర్వహించాలి

ఈ నెల 17, 18 తేదీల్లో జరగనున్న గ్రూప్ 3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఎస్పీ డీవీ.శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా,అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వరరావు, పరీక్షల రీజినల్ కో-ఆర్డినేటర్ లక్ష్మీనరసింహతో కలిసి చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖ అధికారులు, పరిశీలకులు, రూట్ అధికారులు, ఐడెంటిఫికేషన్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు తీసుకోవాలని చర్యలు, ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.

గ్రంథాలయ వారోత్సవాలు

నస్పూర్, నవంబరు 14 : జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

విద్యుత్ తీగల కింద వ్యర్థాలను తగలబెట్టవద్దు

నస్పూర్, నవంబర్ 14 : పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పరిధిలోని 400 కేవీ విద్యుత్ తీగల కింద పంట వ్యర్థాలను తగలబెట్టవద్దని పవర్ గ్రిడ్ ఇంజినీర్ డింగారి గౌతమ్ తెలిపారు. విద్యుత్ తీగల కింద పంటలు పండించే రైతులు చేనులో మిగిలిన చెత్తను కాల్చివేసే క్రమంలో మంటలు చెలరేగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. మంచిర్యాల మీదుగా చంద్రపూర్ వరకు వెళ్లే లైన్ల పరిధిలో జైపూర్, కాసిపేట, మందమర్రి, బెల్లంపల్లి, తాండూర్ మండలాల్లో తీగల కింద మంట పెట్టవద్దన్నారు.

మోడీకి ఉత్తరాలు

మంచిర్యాల (ఏసీసీ), నవంబర్ 14: వచ్చే సంవత్సరం జరగబోయే జన గణనలో కులగణన కూడా చేపట్టాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నేతలు డిమాండ్ చేశారు. ఇందుకోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి జిలా కేంద్రంలోని పోస్టాఫీసు నుంచి గురువారం పోస్టు కార్డులను పంపించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, కరె లచ్చన్న, శాఖపురి భీంసేన్, రమణాచారి, కీర్తి భిక్షపతి తదితరులున్నారు.

టీకాలను సకాలంలో అందించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల అర్బన్, నవంబర్ 14: శిశువులు, పిల్లలకు టీకాలను సకాలంలో అందించి, వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో డీఎంహెచ్‌వో మంచిర్యాల ఆసిఫాబాద్ జిల్లాల వైద్యాధికారులు, సూపర్‌వైజర్లకు టీకాల కార్యక్రమం, వ్యాక్సిన్లు మాక్రో యాక్షన్‌ప్లాన్‌పై వర్క్ షాప్‌ను ప్రారంభించారు. పిల్లలకు వంద శాతం వ్యాక్సిన్ అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, అధికారులు అనిత, సుధాకర్‌నాయక్, అతుల్, జ్యోష్ణ, మురారి దేవిడ్, పద్మ, ప్రశాంతి, బుక్క వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పారా మెడికల్ కోర్సుల్లో అడ్మిషన్లు

నస్పూర్, నవంబర్ 14 : తెలంగాణ పారా మెడికల్ బోర్డు పరిధిలోని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో పారామెడికల్ కోర్సుల్లో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. డీఎంఎల్‌టీలో 30 సీట్లు, డీఎంఎస్‌టీలో 30 సీట్లు ఉన్నాయని ఈ నెల 20 లోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇంటర్‌లో బైపీసీ చేసిన వారికి మొదటి ప్రాధాన్యం ఉంటుందన్నారు. 25న ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి డిసెంబర్ 2 నుంచి తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

నేడు 'ధర్తీ జస్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్'

ఈ నెల 15న ఉదయం 10 గంటలకు భారత ప్రధాన మంత్రి, ధర్తీ జస్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ ప్రారంభంపై కలెక్టరేట్‌లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గిరిజన నాయకులు, యువతీ యువకులు, ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.

నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

• అదనపు కలెక్టర్ మోతీలాల్

నెన్నెల, నవంబర్ 14 : వరి కోతల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ మోతీలాల్ సూచించారు. నెన్నెల మండల కేంద్రంలోని రైతువేదికలో వరి ధాన్యం కొనుగోళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. కోత దశకు వచ్చిన తర్వాతే పంటను కోసి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి బ్రహ్మారావు, మేనేజర్ శ్రీకల, ఆర్డీవో హరికృష్ణ, ఏడీవో సురేఖ, వ్యవసాయ శాఖ అధికారులున్నారు.

సహకార వారోత్సవాలు ప్రారంభం

రెబ్బెన : పీఏసీఎస్‌లో జెండా ఆవిష్కరణ..

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 14: అఖిలభారత సహకార సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వారోత్సవాల్లో భాగంగా గురువారం ఆసిఫాబాద్‌లోని ప